## కాంగ్రెస్‌వి ఫేక్ గ్యారంటీలు..
# కేసీఆర్‌వి లైఫ్ గ్యారంటీలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

- ప్రతిపక్షాలు ఏం చేసిండ్రో చెప్పాలి
- జీవన్‌రెడ్డి ప్రతి పనికి అడ్డం పడ్డడు
- కాంగ్రెస్‌కు ఓటుతోనే గుణపాఠం చెప్పాలి
- జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- రాష్ట్రంలోనే జగిత్యాలలో అత్యధికంగా 'డబుల్' ఇండ్ల నిర్మాణం: ఎమ్మెల్సీ ఎల్ రమణ
- బూత్ కమిటీ, నాయకులతో సమావేశం

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 2: కాంగ్రెస్ ఫేక్ గ్యారంటీలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తుందని, సీఎం కేసీఆర్ మాత్రం తెలంగాణ ప్రజలకు లైఫ్ గ్యారంటీ ఇస్తున్నారని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన జగిత్యాల పట్టణ బూత్ కమిటీ, ముఖ్య నాయకుల సమావేశానికి ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ మంత్రి రాజేశంగౌడ్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం సంజయ్‌కుమార్ మాట్లాడారు. 2018లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కరోనా వల్ల రెండేళ్లు అభివృద్ధి పనులు సాధ్యం కాలేదని, కానీ చివరి రెండున్నరేండ్లల్లో ₹1200 కోట్లతో జగిత్యాలను అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు. ప్రతి కుల సంఘానికి, ఆలయాలకు, మహిళా సంఘాలకు నిధులు కేటాయించామని తెలిపారు. మరి కాంగ్రెస్, బీజేపీ నాయకులు జగిత్యాలకు ఎన్ని నిధులు తెచ్చారో..? ఏం అభివృద్ధి చేశారో..? ప్రశ్నించాలని శ్రేణులకు సూచించారు. నియోజకవర్గంలో యువత మొత్తం బీఆర్ఎస్‌వైపే ఉందని, నిత్యం వందలాది మంది యువకులు పార్టీలో చేరడమే దీనికి నిదర్శనమన్నారు. పోల్ మేనేజ్‌మెంట్ సక్రమంగా లేకపోవడం వల్లే 2014ఎన్నికల్లో ఓటమి చవిచూడాల్సి వచ్చిందని, దీన్ని సరిదిద్దుకొని 2018లో భారీ మెజార్టీతో గెలుపొందానని తెలిపారు. బూత్ కమిటీలు, వార్డు ఇన్చార్జిలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జులందరూ 28 రోజులు సమన్వయంతో పనిచేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు.

### జీవన్‌రెడ్డి డబ్బా ఇండ్లు కట్టించుండు : ఎమ్మెల్సీ ఎల్ రమణ

నూకపెల్లి అర్బన్ కాలనీలో జీవన్‌రెడ్డి డబ్బా ఇండ్లు కట్టించి ఘోరంగా ఫెయిల్ అయ్యాడని, కానీ మనం అదే స్థలంలో 4,500 డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టి లబ్ధిదారులకు అందజేశామని, ఈ ఘనత ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కే దక్కుతుందని ఎమ్మెల్సీ ఎల్ రమణ కొనియాడారు. మంత్రుల నియోజకవర్గాల్లో సైతం ఇన్ని డబుల్ బె డ్రూం ఇండ్లు నిర్మించలేదన్నారు. జగిత్యాల మాదిరిగా అభివృద్ధి జరగలేదని, ఈ విషయాన్ని ఇటీవలే మంత్రి కేటీఆర్ జగిత్యాలకు వచ్చిన సమయంలో సభాముఖంగానే ప్రకటించారన్నారు. ప్రతిపక్షాల వైఫల్యాలను ఎప్పటికప్పుడూ క్షేత్ర స్థాయిలో ఎండగట్టాలన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ సంజయ్‌కుమార్‌ను రెండో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని సూచించారు.

### హైవేకు నిధులు తెస్తే జీవన్‌రెడ్డి స్టే తెచ్చిండు : మాజీ మంత్రి రాజేశంగౌడ్

మంత్రిగా ఉన్న సమయంలో నిజామాబాద్–జగిత్యాల మార్గంలో వెళ్తున్న జాతీయ రహదారి అభివృద్ధికి నిధులు తెస్తే పనులు ఆపేందు కు జీవన్‌రెడ్డి కోర్టుకు పోయి స్టే తెచ్చిన ఘనుడని మాజీ మంత్రి రాజేశంగౌడ్ విమర్శించారు. జగిత్యాలను ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ అందరి కంటే ఎక్కువగా అభివృద్ధి చేశారని, రానున్న ఎన్నికల్లో పార్టీ క్యాడర్ నిబద్ధతతో పనిచేసి రెండో సారి సంజయ్‌ను గెలిపించాలని సూచించారు.

### ప్రతి లబ్ధిదారుడిని కలిసి వివరించాలి : జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల లబ్ధి పొందిన ప్రతి లబ్ధిదారుడి వద్దకు వెళ్లి పొందిన సాయాన్ని వివరించాలని సంజయ్‌కుమార్‌ను రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సూచించారు. కౌన్సిలర్లు, వార్డు కమిటీ, క్లస్టర్ ఇన్‌చార్జిలకు అప్పగించిన ఓటర్లకు సంబంధించిన పూర్తి వివరాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందుబాటులో ఉంచుకొని ప్రచారం నిర్వహించాలన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే జిల్లా కేంద్రంలోని చింతకుంట చెరువు మురికి కూపంగా మారిందని, నేడు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆహ్లాదభరితంగా, పిక్నిక్ స్పాట్‌గా తీర్చిదిద్దారని కొనియాడారు.

### లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలి : గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్

ఎన్నికల్లో డా. సంజయ్‌కుమార్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని జిల్లా లైబ్రరీ చైర్మన్ డా. చంద్రశేఖర్‌గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జగిత్యాల కార్యకర్తలు సైనికుల్లా క్షేత్ర స్థాయిలో పనిచేసి రెండో సారి గెలిపించాలన్నారు. 80 శాతం ఓట్లు కారు గుర్తుకు పడేలా చేసి డా. సంజయ్‌కుమార్‌ను రెండో సారి భారీ మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ జగిత్యాల పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్ ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఆనందరావు, మైనార్టీ విభాగం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఆర్టీఏ జిల్లా మెంబర్ సుధాకర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో గెలిపించాలి



కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న కౌన్సిలర్లు

రాయికల్, నవంబర్ 2: పట్టణంలోని 5, 9, 1వ వార్డుల్లో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు, నాయకులు ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రమాదేవి, కౌన్సిలర్లు వడ్లకొండ మహేశ్ గౌడ్, శ్రీరాముల సువర్ణ–సత్యనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎలగందుల ఉదయ శ్రీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంజయ్ ప్రచార ఖర్చులకు విరాళం

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 2: అసెంబ్లీ ఎన్నికల ఖర్చుల నిమిత్తం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్‌కు 14వ వార్డుకు చెందిన చిత్తారి లింగారెడ్డి రూ. 50వేల చెక్కును ఎమ్మెల్యేకు విరాళంగా అందజేశారు. కాగా జగిత్యాల పట్టణానికి చందిన రచయిత ద్యావరశెట్టి జనార్దన్ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్‌పై రాసిన జగిత్యాల జయభేరి పుస్తకాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఆనందరావు, మైనార్టీ విభాగం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఆర్టీఏ జిల్లా మెంబర్ సుధాకర్‌రావు, సీనియర్ నాయకులు సంజీవరావు, సతీశ్‌రాజ్, వాసా వెంకన్న, ఏఎంసీ మాజీ చైర్మన్ శీలం ప్రియాంక, శీలం ప్రవీణ్, పట్టణ ఉపాధ్యక్షుడు ఒల్లెం మల్లేశం, దూమాల రాజ్‌కుమార్, కూతురు శేఖర్, తాజ్, కౌన్సిలర్లు, కో– ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ పట్టణ శాఖ, అనుబంధ విభాగాల కార్యవర్గాలు, వార్డు నాయకులు, బూత్ కమిటీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాసంగి సాగుపై రైతులకు శిక్షణ

జగిత్యాల టౌన్, నవంబరు 2: పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం దత్తత గ్రామమైన రాయికల్ మండలం అల్లీపూర్‌లోని రైతు వేదికలో యాసంగి 2023–24 సాగులో మెళకువలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అగ్రానమి శాస్త్రవేత్త డాక్టర్ డీ శ్రీలత వరి, మొక్కజొన్న పంటల్లో యాజమాన్య పద్ధతులపై వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ డీ పద్మజ, ఎన్ బలరాం, పీ మధుకర్, డీ ఏ రజినీ దేవి, ఎన్ సాయినాథ్, అల్లీపూర్ రైతు సొసైటీ అధ్యక్షుడు అత్తినేని శంకర్, సింగిల్ విండో చైర్మన్ రాజలింగం, సత్యం రైతులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియకు పటిష్ట బందోబస్తు : ఎస్పీ



రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

జగిత్యాల, నవంబర్ 2: నేటి నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ, అధికారులతో క్షేత్ర స్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్, కేంద్ర బలగాలతో పటిష్ట భద్రత, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్‌ల దాఖలుకు అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని, ఐదుగురు కంటే ఎక్కువ మందికి లోపలికి పర్మిషన్ లేదన్నారు. నామినేషన్ కేంద్రం నుంచి 100 మీటర్ల దూరం వరకు బారికేడ్లు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఎస్పీ వెంట టౌన్ సీఐ నటేశ్ ఉన్నారు.

## జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు



వ్యయ పరిశీలకుడికి బొకే అందిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల, నవంబర్ 2: రాష్ట్ర శాసన సభ ఎన్నికల సందర్భంగా జిల్లాకు కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంతోష్ కుమార్ గురువారం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు బీఎస్ లత, దివాకర, ఆర్డీవో నర్సింహమూర్తి పరిశీలకులకు పూలమొక్కను అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు శ్రీధర్, నరేశ్, సుజాత, ఎన్ భీమ్ కుమార్, తదితరులు ఉన్నారు.

## గణితంలో పీహెచ్‌డీ పొందిన జగిత్యాల వాసి

జగిత్యాల, నవంబర్ 2: ఉస్మానియా యూనివర్సిటీలో విద్యానభ్యసిస్తున్న జగిత్యాలకు చెందిన గంగిపెల్లి చంద్రశేఖర్ గణితంలో పీహెచ్‌డీ పట్టాను పొందారు. గణితంలో ఫ్లూయిడ్ డైనమిక్ ఏరియా అనే సబ్జెక్టులో 'స్టెబిలిటీ అనాలసిస్ ఆఫ్ సర్క్యులర్ రిలేజ్ ప్రాబ్లమ్స్ పై థీసిస్ సమర్పించి తన గైడ్ డాక్టర్ వెంకటలక్ష్మికి అందించి పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. ఇటీవల ఉస్మానియా లో జరిగిన 83వ స్నాతకోత్సవం లో హైదరాబాద్ అడోబ్ సీఈవో సంతన్ నారాయణ్, వీసీ, గవర్నర్ చేతుల మీదుగా పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా గంగిపెల్లి జగదీశ్వర్, పృథ్వీరాజ్, శంకర్, దినేశ్, వినోద్, రాకేశ్, సాయినాథ్, సాయికృష్ణ, రాజేశ్, రమేశ్, వేణుమాధవ్, పవన్, చిన్నరమేశ్, వేణు, సుధాకర్ అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి టోర్నీకి ఎంపికైన గౌతమ విద్యార్థిని

జగిత్యాల, నవంబర్ 2: హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌కు గౌతమ హైస్కూల్ విద్యార్థిని ఎంపికైందని ఆ పాఠశాల చైర్మన్ కంది కైలాసం అన్నపూర్ణ గురువారం పేర్కొన్నారు. గౌతమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కందుకూరి సహస్ర సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ టోర్నీకి ఎంపికైందని, ఈ నెల 4, 5వ తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే టోర్నీలో పాల్గొంటుందని చైర్మన్ పేర్కొన్నారు. సహస్ర ఎంపికపై పాఠశాల చైర్మన్ కైలాసంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## కేజీఆర్ హైస్కూల్ విద్యార్థులు

జగిత్యాల, నవంబర్ 2: ఈ నెల 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో జరుగబోయే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌కి కేజీఆర్ సీబీఎస్‌సీ విద్యార్థులు బీ నీలేశ్, డీ శౌర్య, సీహెచ్ కార్తికేయ, యూ వశిష్ట, టీ సమీక్ష, జీ వేద, బీ అన్విత ఎంపికయ్యారు. విద్యార్థులకు కరస్పాండెంట్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సనత్ కుమార్, శారద, పీడీ శ్రీరామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.